## హైందవ శంఖారావం సభకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**– హైందవ శంఖారావం కన్వీనర్ తనికెళ్ల సత్య రవికుమార్ వెల్లడి**



**మంగళగిరి/జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** విజయవాడలో జనవరి 5వ తేదీన నిర్వహించనున్న హైందవ శంఖారావం సభకు రావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆహ్వాన పత్రిక అందించినట్లు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి, హైందవ శంఖారావం సభ కన్వీనర్ తనికెళ్ళ సత్య రవికుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనికెళ్ల సత్య రవికుమార్ మాట్లాడుతూ హైందవ శంఖారావంసభ కమిటీ విహెచ్‌పి అఖిలభారత ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు, విహెచ్‌పి ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత ఉపాధ్యక్షులు, కోకన్వీనర్ యర్రం విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆహ్వాన పత్రికను అందించినట్లు తెలిపారు.తమ ఆహ్వానాన్ని స్వీకరించిన పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. వీరితోపాటు వీహెచ్‌పి, హైందవ శంఖారావం సభ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


18వ వసంతంలోకి నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,31 డిసెంబర్ 2024 8 పేజీలు


# జనసేనలోకి మాజీ ఎమ్మెల్సీ జయమంగళ

**– జనం కోసమే జనసేనలోకి – కొల్లేరు సమస్య పరిష్కారమే ప్రధాన అజెండా**





**మంగళగిరి/కైకలూరు,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన జయమంగళ వెంకటరమణ ఎన్డీయే కూటమిలో చేరాలని భారీగా మద్దతు ప్రకటిస్తున్నారు.చిన్న వయసులోనే రాజకీయాలలో అడుగుపెట్టి అతి తక్కువ సమయంలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన జయమంగళ వెంకటరమణ ఎన్డీయే కూటమిలో కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పేద ప్రజలకు చేరువయ్యే దిశగా ప్రయత్నిస్తానని అన్నారు. ఇటీవలే ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన జయమంగళ వెంకటరమణ ఎమ్మెల్సీ పదవికి,వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి జగన్‌కి షాక్ ఇచ్చారు.తనను నమ్ముకున్న కొల్లేరు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆయన పేర్కొన్నారు.కొల్లేరు సమస్య పరిష్కారానికి అధికారంలో ఉండగా అనేకసార్లు జగన్‌ను కలుద్దామని ప్రయత్నించినా.. కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ దృష్టికి ఏదైనా సమస్యలు తీసుకెళ్తే, సజ్జల, అప్పిరెడ్డి, ధనుంజయరెడ్డిలతో చెప్పుకోమనే వారని విమర్శించారు. తనఅభిమానులను వైసీపీ నాయకులే కొట్టి. బాధితులపైనే కేసులు నమోదు చేసినా, ఏం చేయలేకపోయామని జయమంగళ వెంకటరమణ వాపోయారు.

– తరువాయి 2లో..



# పిజిఆర్ఎస్ సమస్యలపై సత్వర పరిష్కారం..

**– అర్జీలను నాణ్యతతోపాటు నిర్ధేశిత సమయంలోగా పూర్తి చేయాలి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసంలో) అందిన అర్జీల పరిష్కారం జవాబుదారీతనంతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 207ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిప్యూటీ కలెక్టర్లు, కె.భాస్కరరావు, ఎం.ముక్కంటిలతో కలిసి ప్రజలనుండి పిర్యాదులు స్వీకరించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్‌లో సమర్పించే అర్జీలకు సత్వర పరిష్కార దిశగా పనిచేయడం అత్యంత ప్రధానమన్నారు.

**–అందిన అర్జీల్లో కొన్ని –** చింతలపూడి మండలం రేచర్ల గ్రామానికి చెందిన యం. లలిత సూర్యపద్మావతి అర్జీనిస్తూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో తీసుకున్న మార్ట్ గేజ్ లోనును తీర్చివేశామని, అయితే ఈసి తీసుకున్నప్పుడు అందులో లోను చెల్లించవలసియున్నట్లు ఉందన్నారు. కావున ఈవిషయంపై విచారణ జరిపి లోన్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీచేసేందుకు చర్యలు

– తరువాయి 2లో..

# నూతన సంవత్సర వేడుకల్లో పుస్తకాలు,పెన్నులు ఇస్తే మంచిది

**– బొకేలు,పూలమొక్కలు,పూల మాలలు,దుశ్శాలువలు వద్దు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, తదితరులు పూల బొకేలు, మొక్కలు, పూలదండలు, దుశ్శాలువలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపకరించే పుస్తకాలు,పెన్నులు వంటివి ఇస్తే మంచిదని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి సూచించారు. నిండు మనస్సుతో అభిమానంతో శుభాకాంక్షలు చాలు అని పేర్కొన్నారు.బొకేలు, పూల మాలలు, దుశ్శాలువలు తెచ్చేవారు అదేఖర్చుతో'చదువుకునే పేదవిద్యార్థులకు'ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు వంటివి వినూత్నంగా అందించాలని సూచించారు.

# అన్ని వినతులకు సరైన పరిష్కారం చూపాలి



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఆర్థికపరమైన, కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరే ట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పిజిఆర్ఎస్ వినతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాకుండా ప్రతి వినతిని కూలంకుషంగా పరిశీలిస్తోందని, వినతుల పరిష్కారం లో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటె చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేసారు. సోమవారం పిజిఅర్ఎస్ లో వినతులను స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పని జరిగిన తర్వాతనే అర్జీను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లనుఇచ్చినా,సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్జీల పరిష్కారం తీరుపై కలెక్టర్ అసంతృప్తి

– తరువాయి 2లో..

### అంబేద్కర్‌ను అవమానించిన

# అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన**

**– బొమ్మలు దహనం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణచెప్పి తనపదవికి రాజీనామా చేయాలని, లేకుంటే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమిత్ షా బొమ్మలను దహనం చేశారు. అంబేద్కర్ బొమ్మలను ప్రదర్శిస్తూ మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి

– తరువాయి 2లో..

# 4న గోవింద మాల కళ్యాణోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్.ఆర్. రైస్ మిల్ ప్రాంగణమునందు జనవరి 4న తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణోత్సవ విగ్రహాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గౌరవ అధ్యక్షులు కె.వి కృష్ణ వర్మ తెలిపారు , ఉభయ గోదావరి జిల్లాల గోవింద మాల కళ్యాణోత్సవ కమిటీ తరపున ప్రతిసంవత్సరం నిర్వహించడం ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు,ఈ సందర్భంగా పాత్రికేయ సమావేశంలో బ్రోచర్ను విడుదల చేశారు, గురు స్వామి యాదంరెడ్డి సత్యం మాట్లాడుతూ 1993 వ సంవత్సరంలో ప్రారంభించిన, ఈ ఉత్సవ కమిటీ నేటికీ 31 సంవత్సరం అయిందని, నాలుగో తేదీన గణపతి హెూమం దేవరపల్లి రామకృష్ణ దంపతులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు, సాయంత్రం 4 గంటలకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులు కళ్యాణ నిర్వహిస్తారని అన్నారు, 2వేల కలశాలతో సత్యదేవుని వ్రతము ఉంటుందన్నారు, ఆరవ తేదీన పట్టణ పురవీధులలో స్వామివారి బ్రహ్మోత్సవ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పట్టణ ప్రముఖుల దాతలు సహకారం మరువలేనిదని అన్నారు, పట్టణ దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో బీరక ప్రసాదు,మేడికొండ శ్రీనివాస్ చౌదరి,కళ్యాణోత్సవ ఆహ్వానం కమిటీ గౌరవాధ్యక్షులు. అధ్యక్షులు కుంపట్ల నాగశ్రీనివాసు,గాదంశెట్టిసతీష్, టంగుటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**– ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం కొవ్వూరు పట్టణంలో నలుగురు లబ్ధిదారులు మద్దిపట్ల వెంకన్నబాబురూ.67,774/-, ర్యాలీ హనుమంతరావు రూ.29,300/-, దుద్దుపూడి నాగమణి రూ. 97,620/-, గోరింట అన్నపూర్ణ రూ. 26,956/- లు మొత్తం రూ. 3,32,650/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సను పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ వారంలో కొవ్వూరు నియోజకవర్గం నుండి సుమారు 30 మంది లబ్ధిదారులకు 29 లక్షల 85 వేల 642 రూపాయలు మంజూరు కాబడినవని. లబ్ధిదారులకు నేరుగా చెక్కులను ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంఠమనే రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని,సూర్యదేవర రంజిత్ కుమార్, ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు,క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, యజ్జల రామకృష్ణ, జనసేన నాయకులు టీవీ.రామా రావు, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాధిత బాలికకు రక్షణ కల్పించాలి

**– ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి**

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో అరెస్ట్ అయిన పాస్టర్ కుటుంబ సభ్యులు బాధిత బాలిక కుటుంబంపై దాడులకు తెగబడుతున్నారని బాధిత బాలిక కుటుంబానికి చట్టపరంగా రక్షణ కల్పించాలని ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ కోరారు. రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో పాస్టర్ కుటుంబ సభ్యుల నుండి బాధిత బాలిక కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర నాయి బ్రాహ్మణ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఎస్పీ కార్యాలయం లో కొవ్వూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో వినతి పత్రాన్ని అందజేశారు.

## ఐసిడిఎస్ కిషోర్ వికాసం..

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో కిషోరి వికాసం– మండలం స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీపీ ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి పద్మావతి ఎంపీడీఓ సూర్యనారాయణ మండల తాసిల్దార్ వెంకటేశ్వరావు ఏలేశ్వరం మండలం సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వర రావు, మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డ్వాక్రా మహిళలు లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 8 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

# అన్ని వినతులకు సరైన పరిష్కారం చూపాలి

మొదటిపేజి తరువాయి

వ్యక్తం చేసారు. అంతకు ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రీఓపెన్ కేసుల విషయంలో రీఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదు దారుల నుండి 149 అర్జీలను స్వీకరించారు.

**– కొన్ని ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి –** బొంతు ర్యూన్సీ పోడూరు మండలం తూర్పు తాళ్ల గ్రామం తన కుమారుడికి చదువు నిమిత్తం కుల ధ్రువీకరణ పత్రం దరఖాస్తు చేసుకోగా తండ్రి పేరు కుర్మారావు కు బదులుగా చంటి అని పడినది సరిచేసి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు,కలిదిండి సీతారామరాజు భీమవరం తనకు 3.59 సెంట్లు భూమికి సంబంధించిన భూమి మార్పిడి నిమిత్తం రూ.3.59 లక్షలు చలానా కట్టి ఉన్నాను 846/21 ఎం 100 భూమి కాలువ కింద నమోదు అయినది నా భూమి మార్పిడి జరిగి ఉండలేదు దీనిని పరిశీలించి భూమి మార్పిడి ధ్రువ ప్రత్రము మంజూరు చేయాలని కోరారు. తాడిపల్లపరాజు ఆచంట మండలం పెనుమంచిలి జార్జిపేట, గ్రామం కంఠము భూమిలో కాలిబాట దారి ఆక్రమించుకుని రెండంతస్తుల భవనమును నిర్మించారు. ఫిర్యాదు చేయగా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు చర్యలు తీసుకొని కాలిబాట దారి సమస్య పరిష్కారం చేయాలని కోరారు.పొట్ల సుశీల పెంటపాడు మండలం కాస్పాపెంటపాడు గ్రామం అంబేద్కర్ కాలనీ యందు ఆర్ ఎస్ నెంబరు 121/14 లో 28 సెంట్లు భూమి ఇండ్ల స్థలాలు కేటాయించిగా ఈ స్థలం ఎదురుగా ఉన్న 10 అడుగులరోడ్డు బి.శ్యాముల్ అనే వ్యక్తి ఆక్రమించుకుని రహదారికి అడ్డముగా బరకములు కట్టి నాడు చర్యలు తీసుకుని మార్గము చూపించాలని కోరారు. యర్రగొగు వీరవెంకట సత్యనారాయణ, ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామం నాకు కలిగిన భూములను వెబ్ ల్యాండ్ అడంగళ్లలో సక్రమంగా నమోదు చేయలేదు పరిశీలన చేసి వెబ్ ల్యాండ్ నందు పేరు నమోదు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మొగలి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి,కెఆర్ ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా. కె.సి హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి మాజీ ఎమ్మెల్సీ జయమంగళ

మొదటిపేజి తరువాయి

తాను ఎమ్మెల్సీగా ఉన్నా,అధికారం లేదని. పోలీసులు, రెవెన్యూ అధికారులు కనీసం స్పందించలేదన్నారు. కొల్లేరు వాసులకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు ఇకపై కొల్లేరు ప్రజల కోసం పోరాడతానని ప్రకటించారు.జయమంగళ వెంకటరమణ 2009లో టీడీపీ నుంచి పోటీ చేసి కైకలూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో పొత్తుల్లో భాగంగా ఆ సీటు బీజేపీకి దక్కడంతో పోటీ చేయలేకపోయారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి మూటగట్టుకున్నారు. తర్వాత 2023లో వైసీపీలో చేరిన ఆయన ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు.ప్రాధాన్యత లేని ఆపార్టీలో ఇమడలేక సామాన్యుడుగా ప్రజలకు సేవ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే కూటమి లో జయమంగళ చేరాలని,అయన సేవలు చాల అవసరం అని ప్రజలు కోరుతున్నట్లు ప్రచారం బాగా జరుగుతుంది.ఇటీవలే జయమంగళ ఎన్డీయే పార్టీలో భాగమైన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ను,ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను,నాగేంద్ర బాబు మంగళగిరి జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం స్వామినేని ఉదయభాను సమక్షంలో పార్టీజెండాకప్పిపార్టీలోకి ఆహ్వానించారు.

# పిజిఆర్ఎస్ సమస్యలపై సత్వర పరిష్కారం..

మొదటిపేజి తరువాయి

తీసుకోవాలని కోరారు. దెందులూరు మండలం కొత్తగూడెంకు చెందిన మాగుంట నాగేంద్రప్రసాద్ అర్జీనిస్తూ 22ఎ నిషేధిత జాబితాలోఉన్న తమ భూమిని సదరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఏలూరు రూరల్ మండలం కొమడవోలుకు చెందిన గుండిగుంట రక్మిణీదేవి అర్జీనిస్తూ తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం వన్‌బి అడంగుళ్లు ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు.ఉంగుటూరు మండలం వెలమెల్లి గ్రామానికి చెందిన దండమూడి నాగేశ్వరరావు అర్జీనిస్తూ దుర్వినియోగమైన పంచాయితీ నిధులు విషయంపై విచారణ జరపాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన

# అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

మొదటిపేజి తరువాయి

ఎ.రవి,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, ఎంసిపిఐ(యు) నాయకులు ఎస్.నాగరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తలారి ప్రకాష్ మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రధానిమోడీ అంబేద్కర్‌ను అవమాన పరిచిన అమిత్ షాను వెనుకేసుకురావడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్ర హెూంశాఖ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం కృష్ణ చైతన్య, రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరావు, ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం నగర కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావులతో పాటు ఆయా పార్టీల నాయకులు పుప్పాల కన్నబాబు,యర్రా శ్రీనివాసరావు, జి.రవి కిషోర్,ఎం.రామాంజ నేయులు, అద్దగర్ల లక్ష్మీ ఇందిర, మావూరి విజయ, వి. సాయి బాబా,వి. శ్యామల, మన్నవ యామిని,అరుణ కుమారి, ఎ.శ్యామల రాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిని అడ్డు కొంటున్న వారిపై చర్యలు : అయ్యంకి సురేష్ డిమాండ్

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి ఈదర గ్రామ అభివృద్ధిని అడ్డు కొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థపక అయ్యంకి సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఈదర గ్రామములోనీ ప్రధాన బస్టాండ్ సమీపంలో మురుగునీరు పారుదల సమస్యలతో ప్రజలు గడచిన ఇరవై సంవత్సరముల కాలము నుండివేంటాడు చుండగా,గత పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించగా, ప్రస్తుత ఈదర గ్రామ సర్పంచ్ దొండపాటి అనిత ఏసు పాదం శాశ్వత పరిష్కార దిశగా గడచిన రెండు సంవత్సరాల క్రితం డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయబోవుగా కొందరు రాజకీయ కక్షతో అభివృద్ధిని ఆకాంక్షించలేక, డ్రైనేజీ పనులను అడ్డుకున్నారని, పంచాయతీ కార్యదర్శులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ, రౌడీయిజం చేసి, గుండాల దాటికి పంచాయతీ సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితిలో, ఈదర గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించే దిశగా, నేడు డ్రైనేజీ మురుగు నీరు పారుదల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్న క్రమంలో పంచాయతీ పనులనులు జరుగు చుండగా,దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

మండల అభివృద్ధి అధికారి, విస్తరణ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, అసత్య వార్తలు ప్రచారం చేస్తున్న దుర్మార్గులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,మండల అభివృద్ధి అధికారి



నిర్లక్ష్యం వహించకూడదనీ, అయ్యంకి సురేష్ బాబు, కార్యదర్శి లంకపల్లి ఎంకోజీ అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం అవుతుంటే అసత్య వార్తలు ప్రచురితం చేయుట దుర్మర్గమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో అన్నమటి చందర్రావు, చింతా శోభనం,దొండపాటీ ప్రభాకర్, వెంకటేశ్వరరావు,దొండపాటి కోటేశ్వర రావు, దేవరపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వన్ మ్యాన్ కమిషన్‌ను కలిసిన మాల ఉద్యోగుల ప్రతినిధులు

**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** షెడ్యూల్ కులాల సబ్ క్లాసిఫికేషన్ పై నియమించబడిన రాజీవ్ రంజాన్ మిశ్రా ని సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేతాళ సుదర్శనం, బేతాళ నాగరాజు,చొప్పల సాయిబాబు, అంబటి అనిల్ కుమార్, యారం శ్యాంకుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందం కలిసినట్లు ప్రకటనల్లో తెలిపారు.ఉపవర్గీకరణ కమిషన్ అధ్యక్షుడు రాజీవ్ భార్గవ ను, పర్సనల్ హియరింగ్లో భాగంగా విజయవాడలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ ముందు అన్ని ముఖ్యమైన అంశాలను వివరించేలా సమగ్రంగా ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం, తమ అభిప్రాయాలను స్పష్టంగా వివరించడం జరిగింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రవర్తన షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పులు మార్గదర్శకాల అనుగుణంగానే కమిషన్ తన నిర్ణయాలను, చట్టబద్ధంగా తెలియజేయాలి. జీవో ఎంఎస్ నెంబర్ 91రాజ్యాంగ పరమైన విలువలకు విరుద్ధమని, దానిని తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. మాలల సంఖ్యను ఉద్దేశపూర్వకంగా సచివాలయం ద్వారా, వివిధ అధికారుల ద్వారా తక్కువ సంఖ్యకు చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కమిషన్‌కు సాక్ష్యాధారాలను సమర్పించి నట్టు వివరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఉపవర్గీకరణకు సరైన డేటా లేకుండా నిర్ణయం తీసుకోవడం



రాజ్యాంగ విరుద్ధమని వివరించారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా ఆర్థిక పరిమితిని 8 లక్షలకు ఏ విధంగా అయితే నిర్ధారించారో అదేవిధంగా ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు ఎనిమిది లక్షలకు ఆదాయాన్ని నిర్ధారించాలని విజ్ఞప్తి చేయడమైనది. ఇందిరా సహాని కేసులో 9 మంది విస్తృత ధర్మాసనం ఎస్సీ, ఎస్టీలకు క్రీమీలేయరు వర్తించదని తీర్పు ఇచ్చినది. ఏడుగురు బెంచి ఇచ్చిన ధర్మాసనము కంటే 9 మంది ధర్మాసనం ఇచ్చిందే పెద్దది కనుక దానినే కొనసాగించాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

# ముగిసిన జాతీయ అండర్ 16 కబడ్డీ పోటీలు

**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధి తోటపల్లి గ్రామ శివారు లో గల హీల్ పారడైజ్ ఆవరణలో హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించబడుచున్న రెండు రోజుల స్పోర్ట్స్ ఫర్ చేంజ్ కబడ్డీ పోటీలుసోమవారం ముగిసాయి. ఈ పోటీలలో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు ఆంధ్రప్రదేశ్ నుండి అండర్ 16 బాల బాలికల జట్లు పాల్గొనాయి.

ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి మైక్రాన్ టెక్నాలజీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మాకినేని శివ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో మదురై జట్టు ప్రథమస్థానం, చెన్నై జట్టు ద్వితీయ స్థానం,బెంగళూరు జట్టు తృతీయ స్థానం సాధించగా బాలికల విభాగంలో చెన్నై జట్టు ప్రథమ స్థానం, బెంగళూరు జట్టు ద్వితీయ స్థానం, నాగపూర్ జట్టు తృతీయ స్థానాలు సాధించాయి.

పోటీల ముగింపు సమావేశనికి హెచ్.సి.ఎల్. ఫౌండేషన్ స్పోర్ట్స్ అసోసియేట్ మేనేజర్ బి.ఆర్. నందగోపాల్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాకినేని శివ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించి, సామాజిక స్పృహ, సాంస్కృతిక అవగాహన,




జీవన విధానంలో మార్పును కలుగ చేస్తాయన్నారు. ఈ కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఆసియన్ గేమ్స్ బంగారు పతక గ్రహీత కళ్యాణి,హీల్ స్పోర్ట్స్ వాలంటీర్లు బి.సుధాకర్, ప్రొఫెసర్ కిషోర్, ఎ.వి.కృష్ణా రావు,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్ సుధాకర్, ఎ.కె.ఎఫ్.ఐ ప్రతినిధి కృష్ణమూర్తి, హీల్ ప్రిన్సిపాల్ బి.సాయిబాబు, హీల్‌క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## టిసిఎస్‌లో నలుగురు ఛాంబర్స్ విద్యార్థులకు ఉద్యోగాలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ అండ్ జికెఆర్ కళాశాల 4విద్యార్థులు టిసిఎస్లో ఉద్యోగాలు వచ్చినవని కళాశాల చైర్మన్ కె.వి.ఆర్.నరసింహరావు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధత కలిగి నటువంటి అధ్యాపక బృందంచే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ తరగతులు నిర్వహించడంతో విద్యార్థులలో చురుకుదనం, రీజనింగ్ అర్థమెటిక్‌లలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించుట ద్వారా ఈ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబీఎస్ మూర్తి ,ఎన్.సీతారామ రావు,అధ్యాపక అధ్యాపకే ఇతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ఏలూరు మార్చురిలో రైలు ప్రమాద మృతిడి పార్థివ దేహం

**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరు రైల్వే స్టేషన్ సమీపంలో సుమారుగా 45-50 సం.ల వయస్సు కలిగిన పురుషుడు రైలు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని ఎత్తు సుమారుగా 5.5, నలుపు, తెలుపు జుట్టు, మాసిన గెడ్డం, ముఖం బాగా ఛిద్రం అయ్యి ఉన్నది, సామాన్య దేహధారుఢ్యము. మృతుడు నీలం రంగు పొట్టి చేతుల గళ్ళ చొక్కా,నీలం రంగు జీన్స్ షార్ట్ కలిగి ఉన్నాడు. ప్రాథమిక సమాచారం మేరకు మృతుడు తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం దగ్గర్లో ఈతకోట గ్రామం అని తెలియ వచ్చినది. మృతుని తాలూకా ఎవరూ లేని కారణంగా మృత దేహమును ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు భద్రపరిచటమైనది. ఏలూరు రైల్వే ఎస్ఐ.సైమన్ 9989219 559 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు అధికారులతో సమీక్ష సమావేశం : ఎంపీడీవో వెంకటలక్ష్మి



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండల రివ్యూ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం హాల్ నందు నిర్వహించనున్నామని ఈ సమావేశానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హజర వుతున్నట్లు ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు. మండలంలో ఉన్న 21 శాఖల మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులంతా ప్రగ తి నివేదికలతో పూర్తి సమాచారంతో రివ్యూ మీటింగ్‌కు తప్పని సరిగా హాజరుకావాలని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి పేర్కొన్నారు.

## రేషన్ షాప్‌లోని నిత్యావసరాలలో వ్యత్యాసం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో సిఎస్డిటి సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీలు సోమవారం నిర్వహించారు, రేషన్ షాప్ నెంబర్ 058 50 73 షాపు నందు 14 క్వింటాళ్లు బియ్యం వ్యత్యాసం ఉండడంతో డీలర్ గడ్డం ఝాన్సీ అందుబాటులో లేకపోవడం సంబంధించిన నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్‌కి అందజేస్తున్నామని డిప్యూటీ తాసిల్దార్ తెలియజేశారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అగౌరవపర్చడం దుర్మార్గం

– కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి



**పోలవరం,మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగనిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం శాఖామంత్రి అమిత్ షా ను అన్నిపదవుల నుండి తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. అమిత్ షా వ్యాఖ్యలలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సొబ్బన మోహన్ మాట్లాడుతూ పార్లమెంట్ సభలో డా బిఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ సభలో మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ సభల్లో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా పై ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. డాబిఆర్ అంబేద్కర్ కు, జాతి ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కలసి వచ్చే ప్రజా సంఘాలతో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి చలపతిరావు, ప్రజాసంఘాల నాయకులు మిడియం పండు దొర,కుంజం నాగబాబు, కాకి బాలరాజు, ఈర్వాల జాన్,దోర్వాల గంగాధర్,మడకం వీరస్వామి,బొల్లెంపల్లి యెషయా,కాకిరాజు,కావల సురేష్,కుక్కల రాంబాబు పొలమటి శ్రీను పెంటపాటిలక్ష్మణరావు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ధ్యేయం



**కలిదిండి,మేజర్ న్యూస్,** మత్స్యకార సంక్షేమమే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం పెదలంక పంచాయతీ పెదపట్లపూడి మత్స్య సహకార సంఘ నూతన పాలకవర్గం ఎన్నిక సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు నడకుదిటి ఏడుకొండలు ఉపాధ్యక్షులు నడకుదిటి వేణు కార్యదర్శి నడకుదిటి శివ మిగిలిన పాలకవర్గ సభ్యులను అభినందించి పాలకవర్గ సభ్యులంతా ఐక్యతతో పనిచేసి మత్స్య సహకార సంఘం అభివృద్ధికి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఆదరణ పథకం ద్వారా మత్స్యకారులకి వేట పరికరములు వలలు పడవలు 50 సంవత్సరాల నుండి మత్స్యకారులకు పెన్షన్ సదుపాయం కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడుగు గోపాలం, నడకుదుటి గణపతి, కొక్కిలిగడ్డ అంజిబాబు, కొయ్యల గడ్డ నాగరాజు, నడకుదుటి ఆనందారావు, నడకుదుటి శారద రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్



**నరసాపురం, మేజ ర్‌న్యూస్ :** మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులపై కార్మి కులు, అధి కారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విధుల్లో నిర్లక్ష్య ంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని ము న్సిపల్ కమిషనర్ యం అంజయ్య హెచ్చరించారు.సోమవారం 2,6 వార్డులలో అమలు జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజలకు ఎటువంటి అనారోగ్యసమస్యలు రాకుండా మున్సిపాలిటీ తరపున చేయవలసిన పనులన్నీ కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్ పాత్రుడు సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## మ్యాన్యువల్ స్కావెంజర్ కుటుంబ సభ్యులకు మెరుగైన అవకాశాలు





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంమేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం మ్యాన్యువల్ స్కావెంజర్ నిషేధ ,పునరావాస చట్టంకు సంబంధించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు బంగారు కరుణ రాజు, బొత్స లక్ష్మీ దుర్గ,జిల్లెల సత్య సుధామ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ లేరని, గతంలో స్కావెంజర్స్‌గా పనిచేసిన కుటుంబాల పిల్లలకు అవసరమైన ఉపాధి అవకాశాలకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆయా కుటుంబాల్లో ఎవరైనా చదువుకున్న వారు ఉంటే జాబ్ మేళాల ద్వారా తగిన ఉద్యోగాలు అందించడం జరుగు తుందన్నారు. మున్సిపాలిటీలలో పొరుగు సేవల విధానంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఉన్నవారికి తప్ప నిసరిగా అవకాశం కల్పి ంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ పైపులను డైరెక్ట్‌గా డ్రైనేజీల్లో కలిపితే క్రిమినల్ చర్యలు ఉంటాయని, ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కమిటీ సభ్యులు బొత్స లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ రెల్లి కుటుంబాలలో చదువుకున్న యువతకు ప్రోత్సాహం అందించాలని కోరారు.కమిటీ సభ్యులు జిల్లెల సత్య సుధామ మాట్లాడుతూ భీమవరం 7,8 వార్డుల్లో సెప్టిక్ ట్యాంక్ పైపులను డైరెక్ట్‌గా డ్రైనేజీలో పెట్టడం జరిగిందని వీరిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, డిఎస్‌డబ్ల్యుఓబివిఎస్ బి రామాంజనేయ రాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బంగారు కరుణ రాజు, బొత్స లక్ష్మీ దుర్గ, జిల్లెల్ల సత్య సుధామ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు అరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు,

## జిల్లాలో ఇంతవరకు 479 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ

**ప్రజల నుంచి 4,831 అర్జీలు స్వీకరణ : జెసి పి.ధాత్రి రెడ్డి**



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో28 మండలాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామాలుండగా ఇంతవరకు 254 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డితెలిపారు.జిల్లాలో సోమవారం నిర్వహించిన 35 రెవిన్యూ సదస్సుల్లో 977 మంది పాల్గొని ఆయా సమస్యలపై 209 అర్జీలను అందజేయగా వాటిలో అప్పటికప్పుడే 90 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన 479గ్రామరెవిన్యూ సదస్సులకు 19,874 మంది హాజరై 4,831అర్జీలు అందజేయగా ఇప్పటికే 1793 అర్జీలు పరిష్కరింపబడ్డాయన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.

## గడువులోగా సమస్యలు పరిష్కరించాలి : ఆర్డీవో దాసిరాజు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డీవో దాసి రాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 34ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఫిర్యా దుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరిం చాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును పూర్తిస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని, ఒకసారి వచ్చిన సమస్య మరొకసారి రాకుండా అధికారుల చర్యలు చేపట్టాలని అన్నారు. ఫిర్యాదులను తొందరగా పరిష్కరిస్తే అధికారులపై నమ్మకం పెరుగుతుందని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ లోని పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

### అమిత్ షా రాజీనామా చేయాలి : వామపక్షాల నిరసన



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని పార్లమెంటు సభలో అవమా నపరుస్తూ వ్యాఖ్యానాలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం కుక్కునూరు మండల కేంద్రంలోని సంజయ్ నగర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు ఎర్రంశెట్టి నాగేంద్ర రావు, మైసాక్షి వెంకటాచారి. సోయం చంద్రరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి ఎంతో కృషి చేసి రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తిని పార్లమెంటు నిండు సభలో అంబేద్కర్‌ని అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుయ్యన శ్రీను మండలం నాయకులు ఏం బాబు,పట్ల లక్ష్మయ్య మహబూబ్ పాషా రమేష్, సిపిఐ మండల నాయకులు కొన్ని లక్ష్మయ్య కే బాబురావు, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల్ నాయకులు కల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలి : విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నరసాపురం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారంమున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సభలో నాయకర్ మాట్లాడుతూరానున్న పండుగ దృష్ట్యా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికిఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, పారిశుధ్యం, మంచినీరు, వీధి దీపాలు తదితర వాటిని మెరుగు పరచాలని అన్నారు. పందులు, పశువులు, కుక్కలు బహిరంగ ప్రదేశాల్లో సంచరించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు అయ్యే అంతవరకే పార్టీలు చూసుకోవాలని, అనంతరంపార్టీలకతీతంగా అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మున్సిపాలిటీ కి కావలసిన పనుల విషయంలో, నిధుల విషయంలో నేను ముందుండి తీసుకు వస్తానని కలిసి అభివృద్ధి చేసుకుందామని నాయకర్ అన్నారు. వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్స్ బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడ కృష్ణ వేణి, పాలూరీ బాబ్జీ, గంగరాజు వివిధ పార్టీలకు చెందినగంటా కృష్ణ,బొమ్మిడి కృష్ణమూర్తి, బందేల రవీంద్ర, మైల వసంతరావు, వాతాడి కనకరాజు, పోలిశెట్టిసాంబ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారిని కలిసిన జాతీయ గ్రా టీమ్



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయం (అమరావతి) లో సోమవారం అటవీ శాఖ ప్రధానసంరక్ష ణాధికారి (అటవీదళాధిపతి) చిరంజీవి చౌదరిని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం(గ్రా) జాతీయ డైరెక్టర్ కొండేటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి సురేష్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలసి,అటవీ ప్రధాన అధికారికి పుష్ప గుచ్ఛం అందజేసి, దృశ్యాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రా జాతీయ చైర్మన్ కాసాల కోనయ్య ఆధ్వర్యంలో గ్రా సంస్థ ద్వారా ప్రజలకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అటవీ ప్రధాన అధికారి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ సమాజంలో మీలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే వారికి, ప్రభుత్వం అండగా ఉంటుందని, మా శాఖపరంగా ఏ విధమైన సహాయ, సహకారాలు కావాలన్నా, మేము నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర చైర్మన్ బివి గణేష్, ఏలూరు జిల్లా చైర్మన్ నంజం రామకృష్ణ, కోస్తా,ఆంధ్ర రీజనల్ మీడియా చైర్మెన్ ఎస్ ఎస్ బాబు, ఏలూరు జిల్లా సలహాదారులు ముసునూరు సతీష్ కుమార్, ఏలూరు జిల్లా బీసీ విభాగ చైర్మన్ మొగసాటి శివశంకర్ రాజు, బీసీ విభాగం నూజివీడు నియోజకవర్గ చైర్మన్ తులిమిల్లి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు గతంలో వలే సబ్సిడీ రుణాలు ఇవ్వాలి : దాసరి



**అమరావతి/ఏలూరు :** తాడేపల్లిలో రాష్ట్ర మాల కార్పొరేషన్ కార్యాలయంలో బోర్డు అఫ్ డైరెక్టర్ సమావేశం సోమవారం జరిగింది. మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పెదపూడి. విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లభించిన ఆర్థిక రుణాలను 2014 - 19 మధ్య కాలంలో దళితుల అభివృద్ధి కోసం చంద్రబాబు ప్రభుత్వం ఇన్నోవా కార్లు, పారిశ్రామికంగా అనేక రుణాలను మంజూరు చేసిందని అన్నారు. అదే పరిస్థితిని తిరిగి నెలకొల్పి ఎస్సీలకి ఆర్థిక చేయూత కల్పించినట్లయితే కూటమి ప్రభుత్వానికి అండగా వారు నిలబడతారని నిజమైన లబ్దిదారుల్ని ఎంపిక చేసి అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి ఒక్కరు మనకిచ్చిన బాధ్యతను నెరవేర్చాలని దాసరి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 15 మంది డైరెక్టర్లు హాజరయ్యారు.

# సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్ నియామకం పట్ల హర్షం



**కలిదిండి, మేజర్‌న్యూస్,** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన అధికారికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పదవిలో నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్ ను నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి సవితమ్మకు గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిడ్డకు కీలకమైన ముఖ్య కార్యదర్శి పదవీ బాధ్యతలు అప్పగించి, రాష్ట్రంలో బీసీ జాతులందరిలో ఒక నమ్మకాన్ని, నూతన ఉత్తేజాన్ని, ఆశలను చిగురింపజేసిన సీఎం చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ధన్యవాదాలు తెలిపారు. బీసీ సీనియర్ నేత చింతకాలయ అయ్యన్న పాత్రుడికి శాసన సభ స్పీకర్ గా, కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు.ప్రస్తుత తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బీసీ నేత పల్లా శ్రీనివాస్, రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం తమకెంతో గర్వకారణమన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను ఖాతరు చేయలేదని, బలహీన వర్గాల పట్ల నిర్దయగా వ్యవహరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు అంద్రాజు కాశీపతి, బొమ్మిడి వడ్డికాసులు, మోకా రామారావు, తిరుమల శెట్టి రామారావు, తిరుమాని వీర్రాజు,అంద్రాజు నరసింహమూర్తి, బొమ్మిడి రాముడు, పొన్నాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సమావేశంలో పలు శాఖలపై సమీక్ష




**చాట్రాయి,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో లంక నిర్మల అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ అధికారిని విజయలక్ష్మి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. సర్పంచులు ఎంపీటీసీలు. పలు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పెండింగ్ పనులపై గ్రామాల్లో సిసి త్రాగునీటి సమస్యలు పలువురు సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాఖ అధికారి విజయలక్ష్మి అగ్రికల్చర్ పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అమిత్ షాను పదవి నుండి తొలగించాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని, రాజ్యసభలో అవమానించిన, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను పదవ నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సిపిఎం పార్టీల డిమాండ్. బుట్టాయిగూడెం మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు న్యూ డెమోక్రసీ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ చేసి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు యు. భూషణం, తెల్లం రామకృష్ణ, తగరం బాబు రావులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ను బిజెపి హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అవహేళన చేయటం సరికాదని అన్నారు. పదేపదే అంబేద్కర్ అనేకంటే శ్రీరాముని తలుచుకుంటే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని మాట్లాడటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానపరిచి మాట్లాడినట్టే నని మండిపడ్డారు. కనిపించని దేవుడు శ్రీరాముడు అయితే మాకు కనిపించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే దళితులు ఆదివాసీలు బీసీ మైనారిటీలు చదువుకుంటున్నారని, సమాజంలో రిజర్వేషన్లు పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రజ్ఞాశాలి, మేధావి, అంబేద్కర్ ని అవహేళన చేయడం వారి అహంకారానికి నిదర్శనం అన్నా రు. భారత జనతా పార్టీ, బిజెపి అమిత్ షాను వెంటనే కేంద్ర హెూంశాఖ పదవి నుండి బర్తరఫ్ చేసి పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూర్ణ రాజు,రామిరెడ్డి, చుంద్రు బుల్లెమ్మ, సోయం శ్రీనివాసరావు కన్నా రెడ్డి,పెళ్ళాం అర్జున్ రావు గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెన్షన్లు పంపిణి :ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఆర్డీవో దాసిరాజు తెలిపారు. మం గళవారం నెల ఆఖరు కావటం, కొత్త సంవత్సరం ప్రారంభం రోజుఅది, కారులకు, పెన్షన్ తీసుకునే లబ్ధిదారు లకు ఇబ్బందులు లేకుండా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు. డివిజన్లోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో ఉదయం6 గంటలకు పంపిణీ ప్రారంభమవుతుందని, ఇళ్లవద్దకే సెక్రటేరియట్ సిబ్బంది వచ్చి పెన్షన్లు అందిస్తారు అన్నారు. మంగళవారం తీసుకోని వారికి రెండవ తారీఖున అందజేస్తారని, ఆయన తెలిపారు.

# సరిపల్లి లూధరన్ చర్చిలో ముదిరిన వివాదం : చర్చికి తాళాలు





నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: డిసెంబర్ నెల ప్రారంభం నుండి జనవరి ఒకటి వరకు ప్రతి చర్చ్‌లోను ప్రత్యేక ప్రార్థనలు, అనేక రకాలుగా క్రిస్టమస్ కార్యక్రమాలునిర్వహిస్తూ ఉంటారు. డిసెంబర్ మొదటి నుండి 25 వరకు తెల్లవారుజామునుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ నెల అంతా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో పండుగ చేసుకుంటారు. గృహాలకు, చర్చిలకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఇటువంటి పండుగ నెలలో చర్చికి తాళం వేయటం చర్చనీయాంశంగా మారింది. మండలంలోనిసరిపల్లి గ్రామంలో గల సెయింట్ జాన్ లూధర న్ చర్చ్ లో ఏడాది నుండి పాస్టర్‌కు, కొంతమంది సభ్యులకు మధ్య వివాదం కొనసాగుతుంది. ఈ వివాదం ముదిరి ఈనెల 28న జరగవలసిన యూత్ క్రిస్టమస్ వాయిదా పడింది. పోలీసులకు ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్ళటంతో ఆరోజు చర్చి ప్రాంగణంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లూధరన్ సంఘాలకు ప్రధాన కేంద్రం గుంటూరులో ఉంటుంది. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు అక్కడే ప్రధాన కేంద్రం. ఈ రెండు రాష్ట్రాల్లో లూధరన్ సంఘాలకు పాస్టర్లను ఇక్కడి నుండే నియమిస్తారు. వీరి పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. మూడేళ్ల క్రితం ఈ సంఘానికి పాస్టర్‌గా నియమించబడిన జేజే మోజెస్ ఫిన్నీ చర్చి పాలకవర్గంలో కీలక పాత్ర పోషిస్తూ వివాదాల సృష్టిస్తున్నారని సంఘస్తులు ఆరోపిస్తున్నారు. పాస్టర్ తీరుపై గుంటూరులోని ప్రధాన కేంద్రంలో రెండుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సంఘస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఆదివారం చర్చి ముగిసిన అనంతరం యూత్ వర్షిప్ ఈవినింగ్ కొనసాగుతుంది. ఆ కార్యక్రమం జరగకుండా ఆదివారం మధ్యాహ్నం కొంతమంది వ్యక్తులు చర్చికి తాళాలు వేయడంతో వివాదం బాగా ముదిరిపోయింది. యూత్ సభ్యులకు కోపం వచ్చి ప్రహరీ గేటుకు మరో తాళం వేశారు. ఆదివారం నుండి ఎవరు అటువైపు చూడటం లేదు. మంగళవారం రాత్రి, ఒకటవ తేదీ పగలు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా ఏమి జరుగుతుందో అని సంఘ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

# ఎస్.సి కులగణనపై సోషల్ ఆడిట్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీల జనాభా వారి వివరాలపై సోషల్ ఆడిట్ నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ కులగణన వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరుగుతున్నదని దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 31వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ జెడి వి. జయప్రకాష్ తెలిపారు. జనవరి 6వ తేది వరకు అభ్యంతరాలను క్షేత్ర స్దాయిలో పరిశీలిస్తారన్నారు.

సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి 10న కులగణన తుది వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ మేరకు జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. మూడు దశలలో తనిఖీ: పేరు, అధార్ నంబర్, పుట్టిన తేది వయస్సు, ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి వ్యవసాయంఇతర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ డేటాపై అభ్యంతారాలను వీఆర్వో స్వీకరిస్తారు. వీటిని మూడు దశలలో తనిఖీ చేస్తారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను వీఆర్వో పరిశీలించి వివరాలను ఆర్ఐకి నివేదిస్తారు.

వీటిని ఆర్ఐ పున:పరిశీలించి తహసీల్దరుకు రికమండ్ చేస్తారు. తర్వాత తహసీల్దార్ వీఆర్వో ,ఆర్ ఐల నివేదికలో వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాల్ని ఫోర్టల్‌లో పొందుపరుస్తారు. పొందు పరిచిన వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందిం చెందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాల్ని ర్యాండమ్‌గా తనిఖీ చేయిస్తారు.ఈసోషల్ ఆడిట్ ను జిల్లా కలెక్టరు వారు, ఆర్డీవోలు పర్యవేక్షిస్తారన్నారు.

# దళిత నేత సోడగిరి నాగేశ్వరావుకు నివాళులు



**మార్టేరు,మేజర్ న్యూస్:** పంచ గ్రామాల దళిత నేత, మాజీ రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు సోడగిరి. నాగేశ్వరావు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు. కుటుంబం సభ్యులకు ఓదార్పు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఇటి కర్రి కృష్ణారెడ్డి మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి రాము, నెగ్గిపూడి మాజీ సర్పంచ్ కర్రి. అచ్చుత రామారెడ్డి, ఆలమూరు మాజీ సర్పంచ్ వసంతాడ. నాగేశ్వరావు, దళిత నాయకులు సోడాదాసి శ్రీధర్, జైపాల్, చవ్వాకుల భరత్ కుమార్, పీతల బాబ్జి, మునిబాబు, గూటలా కనక రాజు, సింహాచలం, సదా, పుట్ల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు సుందరమ్మ, బాబీ, సుదర్శన్, జ్యోతి, కోరం లక్ష్మణ్ రావు, డాక్టర్ రాజ్యలక్ష్మి, బహుజన్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కందికట్ల. నాగ రాజు, ఇంజెటి గంగాధర్ రావు, సుధ,తదితరులు పాల్గున్నారు.

# అమిత్ షా రాజీనామాకై వామపక్ష పార్టీలు నిరసన



చింతలపూడి,మేజర్ న్యూస్: కేంద్ర హెూంమంత్రి బిజెపి అగ్ర నాయకుడు అమిత్ షా ఇటీవల పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అంబేద్కర్ను పదిసార్లు స్మరించుకుంటే పుణ్యం రాదని భగవంతుని స్మరించుకుంటే పుణ్యం ప్రాప్తి స్తుందని అంబేద్కర్ ను అవహేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చింతలపూడి మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ రెడ్డి స్టార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదర్శనగా బోసు బొమ్మ సెంటర్ వరకు వచ్చి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. సిపిఐ మండల కార్యదర్శి కె.గురవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పి.సోమశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను పార్లమెంట్ సాక్షిగా అవహేళన చేసినటువంటి అమిత్ షా కేంద్ర మంత్రివర్గంలో కొనసాగే అర్హత కోల్పోయారని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం కన్వీనర్ పి పాండురంగారావు మాట్లాడుతూ మనువాద సిద్ధాంతాన్ని అమలచేయటమే ఏ జెండాగా పెట్టుకున్న బిజెపి అగ్ర నాయకులు లౌకిక తత్వాన్ని నేలమట్టం చేయాలని చూస్తున్నారని దీనిలో భాగంగానే దళిత బలహీనవర్గాలపై దాడులు రాజ్యాంగ నిర్మాత పై దాడులు చేయడం కూడా ప్రారంభించారని అన్నారు. రెడ్ స్టార్ జిల్లా నాయకులు డి. రంగనాథ్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత మైనారిటీలు, లెఫ్ట్‌పార్టీలు,లౌకిక వాదులపై దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులుఆర్వీఎస్ నారాయణ, సూర్య కుమార్,ఎం వరలక్ష్మి దేవి,అనురాధ,డి సత్యనారాయణ,సిపిఐ నాయకులు టి.బాబు, ఎస్ కే. కాలీషా,దొంత కృష్ణ, ఏ ఐ వై ఫ్ జిల్లా కన్వీనర్ తోర్లపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారుకు ప్రముఖుల పరామర్శ



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడును పలువురు ప్రముఖులు సోమవారం పరామర్శించారు.మాధవ నాయుడు తండ్రి ప్రతాప్‌నాయుడు ఇటీవల మృతి చెందారు. మండలంలోని సరిపల్లి గ్రామం బం డారు నివాసంలో ప్రముఖ వైద్యులు, మాజీ ఎమ్మెల్యే త్సవటపల్లి సత్యనారాయణ మూర్తి(బాబ్జీ), ఆనంద గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కె. విశ్వనాథ రాజు,మాజీ ఎఎంసి చైర్మన్ గాంధీ భగవాన్ రాజు చేగొండి సూర్యప్రకాష్, మరి కొంతమంది పుర ప్రముఖు లు, నాయకులు,అధికారులు పరామర్శించారు. ముందుగా ప్రతా ప్‌నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సక్షమ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గారపాటి చౌదరి



ఏలూరు,మేజర్ న్యూస్: దివ్యాంగులు వారి కుటుంబానికి భారం కాకూడదని దివ్యాంగుల చదువుకు, జీవనోపాధికి దేశవ్యాప్తంగా విశేషంగా కృషి చేస్తున్న సమదృష్టి, క్షమతా వికాస్ అనుసంధాన్ మండలి (సక్షమ్) సేవలు అభినందనీయమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. సోమవారం ఏలూరు శ్రీరామ్ నగర్ లోని కార్యాల యంలో సక్షమ్ 2025వ సంవత్సర క్యాలెండర్ ను గారపాటి చౌదరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇందుకూరి అశోక చక్రవర్తి వర్మ, సక్షమ్ జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ కొండేటి రమేష్,సేవిక సమితి సెక్రటరీ నీరజ, సౌజన్య ,పెనుమత్స రామచంద్రరాజు, అగుల్ల రాజు, పెనుమత్స రామచంద్ర రాజు, గొర్రెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో మరిన్నిఅపూర్వ విజయాలు సాధించాలి

**– స్విమ్మింగ్‌లో ప్రతిభ చూపిన స్వామినాయుడు, భవానీ, రవికార్తీక్‌కు అభినందనలు**




**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ సౌత్ జోన్ స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచిన బలగ స్వామి నాయుడును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అభినందించారు. విజయవాడలో ఈనెల 27 నుండి 29 వరకు నిర్వహించిన 35వ జాతీయ సౌత్ జోన్‌లో జిల్లాకు చెందిన బలగ స్వామినాయుడు 50 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో 3వ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌ని కైవసం చేసుకున్నాడు. సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో డిఎస్ డివో బి.శ్రీనివాస రావు తో కలిసి స్వామినాయుడు జిల్లా కలెక్టర్ ను కలవగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లు స్వామినాయుడును అభినందించి భవిష్యత్ మరిన్ని విజయాలు సాధేంచాలని చదువలోకూడా బాగా రాణీంచి ఉన్నతస్థాయికి ఎదగాలని అభినందించారు. అదే విధంగా బుడిగిన భవానీ, రవి కార్తీక్ 4ఐ200 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే విభాగం లోనూ 4ఐ100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే విభాగం లోనూ ఆంధ్రప్రదేశ్ టీమ్ 2వస్థానంలో నిలిచి సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకోవడం ప్రసంశనీ యమన్నారు. ఈ సందర్భంలో స్వామినాయుడును నీకుఏమికావాలని జిల్లా కలెక్టర్ అడగ్గా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా స్విమ్మింగ్ రేసింగ్ సూట్ అవసరమని తెలియజేయగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ స్విమ్మింగ్ రేస్ సూట్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భగా డిఎస్ డివో బి శ్రీనివాస రావు, కోచ్ బి.గణేష్‌ను అభినందించారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి అన్ని చర్యలు





భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన సోమవారం ఎస్సీ,ఎస్టీ నిరోధ అత్యాచార నిరోధక చట్టంకు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లెల్ల సత్య సుధామ, పొన్నమండ బాలకృష్ణ, డాక్టర్ సీఎం మంగరాజు, సింగం త్రిమూర్తులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వారని, సభ్యులు లేవనెత్తిన అంశాలపై తగు చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గరగపర్రు బస్టాండ్ పక్కన ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహంను పరిశీలించి నివేదిక అందజేయాలని భీమవరం ఆర్డీవోను ఆదేశించారు.యానాది కుటుంబాల పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యను అందించేందుకు డి ఈ ఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సభ్యులు పొన్నమండ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాల పిల్లలు చదువుకుంటారని, నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. గరగపర్రు అంబేద్కర్ విగ్రహం, చార్జిషీట్ జీరో స్టేజ్ లో ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.కమిటీ సభ్యులు డాక్టర్ సీఎం మంగరాజు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డంప్ చేసిన ఇసుక, ఐరన్ వేరే ప్రాంతం తరలించి ఆ ప్రాంతాన్ని ఫెన్సింగ్ వేసి ఆధీనంలో తీసుకోవాలన్నారు. సభ్యులు సింగం త్రిమూర్తులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు సరే అవగాహన లేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, నియోజవర్గంలో ఎస్టి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. సభ్యులు జిల్లెలసత్య సుధామ మాట్లాడుతూ వీరవాసనంలో సుమారు 100 ఎస్టి కుటుంబాలు నిశిస్తున్నాయని, వారు చేపల వేటకు వెళ్తారని, పిల్లలకు విద్య కు దూరం అవుతున్నారని తెలిపారు. ఏలూరుపాడు ఫ్లెక్సీ వివాదంలో ఇరువర్గాలను శాంతియుతంగా రాజీవ్ చేసినందుకు జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులను అభినందించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో 254 ఉండగా, 83 కేసులకు మాత్రమే పరిహారం అందించడం జరిగిందని,మిగిలిన కేసులు కూడా పరిహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, డిఎస్‌డబ్ల్యు ఓబివిఎస్‌బి రామాంజనేయ రాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, భీమవరం డీఎస్పీలు ఆర్‌జి జయసూర్య, నరసాపురం డి.ఎస్.పి డా.జి శ్రీ వేద, సిఐ ఏ. సుబ్రమణ్యం, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్పరాణి, డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల సత్య సుధారాణి, సిహెచ్ .మంగరాజు, పి.బాలకృష్ణ, సింగం త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు,

# అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలి

**పెదపాడు,మేజర్‌న్యూస్: పార్లమెంట్** సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో పెదపాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ , సిపిఎం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితంగా , అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్ర హెూంశాఖ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో




కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి గుండపనేని సురేష్, సిపిఎం నాయకులు షేక్ కరీముల్లా, మేడేపల్లి దాసు, పిట్టా రహుయేలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి : పిడిఎస్‌యు




ఏలూరు,మేజర్ న్యూస్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏలూరు నగర జనరల్ కౌన్సిల్ సమావేశం సోమవారం స్థానిక పిడిఎస్‌యు కార్యాలయంలో జరిగింది. ముందుగా ఫైర్ స్టేషన్ నుంచి ర్యాలీ మొదలై ఫ్లైఓవర్ మీదుగా పిడిఎస్‌యు కార్యాలయంకి చేరుకున్నారు. అనంతరం యం.యశ్వంత్ అధ్యక్షతన జనరల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. ముందుగా సభను ఉద్దేశించి మాజీ పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రస్తుత పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఉద్యమాల్లో ముందుండి సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలని యు.వెంకటేశ్వరరావు పిలిపు ఇచ్చారు. ఐ.ఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయీకరణ పేరుతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఆర్ఎస్ఎస్ అనుకూల విధానాలని విద్యావ్యవస్థలో ప్రవేశపెడుతుందని అన్నారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి స్థాయిలో కూటమి ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన విద్యాసంస్థల్లో విద్యార్థులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని నాని అన్నారు. పాత కార్యవర్గాన్ని రద్దు చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. సభకు హాజరైన విద్యార్థులు కొత్త కార్యవర్గాన్ని 17 మందితో ఎన్నుకోవడం జరిగింది.నూతన సభ్యులతో యు.వెంకటేశ్వరరావు ప్రమాణం చేయించారు. నగర అధ్యక్ష, కార్యదర్శులుగా యం.యశ్వంత్,సొంగ సునీల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ ఏలూరు నగరంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘాన్ని బలోపేతంచడం కోసం కృషి చేస్తామని. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని తెలిపారు.

## సుపరిపాలనలో భాగంగా మరింత మెరుగైన సేవలు

**- విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్ళు పంపిణీ**



**ఏలూరు,మేజర్ న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి ప్రజల ఆకాంక్షల దిశగా ప్రజలందరి కృషి తోడై మనదేశం, రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలబడేలా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ ప్రాంగణంలో సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్లను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందజేశారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ ఎస్ కార్యక్రమంలో ఇద్దరు శారీరక వైకల్యముతో బాధపడుచున్న విభిన్న ప్రతిభావంతులు మూడు చక్రాల సైకిళ్ళు అందించ వలసిందిగా జిల్లా కలక్టర్ వారికి అర్జీ సమర్పించారు. శారీరక వైకల్యముతో బాధపడుచున్న విభిన్న ప్రతిభావంతులు మూడు చక్రాల సైకిళ్ళు పొందుటకు నిబంధనల మేరకు అర్హత కలిగి యున్నందున వారికి మూడు చక్రాల సైకిళ్లు అందించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వెంటనే పెదవేగి మండలం లక్ష్మీపురంకు చెందిన ఇంద్రాదేవి, ద్వారకాతిరుమలకు చెందిన కడిమి ఆంజనేయులకు జిల్లా కలక్టర్ యిరువురు లబ్ది దారులకు మూడు చక్రాల సైకిళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధిగారి వి.విశ్వేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంతర్జాతీయ శాస్త్రీయ నాట్య సమ్మేళనం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 27 28 29 తారీకులలో విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, విశాఖ బీచ్‌లో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఎన్నో భారతీయ నాట్య ప్రదర్శనలు, ప్రదర్శన పూర్వక ఉపన్యాసాలు, సెమినార్లు ఎంతోమంది దేశంలోని ప్రముఖ నాట్య కళాకారులతో నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా ఈ నెల 28వ తారీఖు కళారత్న కెవి సత్యనారాయణ కూచిపూడి లోని ప్రముఖ అంశం భామాకలాపం లోని అద్భుతమైన దరువులను వాటిపై విశ్లేషణతో అభినయ పూర్వక ప్రదర్శన ఇచ్చి విశేషం మన్ననలను పొందటమైనది . డిసెంబర్ 29 నాడు అత్యంత ఘనముగా నిర్వహించిన విశాఖ సాగర్ తీరములోని వేదికపై కేవీ సత్యనారాయణ రచించి విడుదల చేసిన కూచిపూడి నృత్యాల పాటల క్యాసెట్ ను రిలీజ్ చేసి, అందులోని పాటలు ఎటువంటి కాపీరైట్ అవసరం లేకుండా నాట్య కళాకారులు వినియోగించ కోవచ్చునని ప్రకటించడమైనది. సభలో పాల్గొన్న ప్రముఖ నాట్య కళాకారులు శ్రీ కళాకృష్ణ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి డాక్టర్ రమాదేవి ఇంకా ఎందరో నాట్య కళాకారులు కె వి సత్యనారాయణ అభినందించారు.

## రెడ్ క్రాస్ చే అర్జీ దారులకు అల్పాహారం పంపిణీ



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ సి నాగరాణి, ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 200 మంది అర్జీదారులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎం ఎస్ వి భద్రిరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, భీమవరం, గోపిశెట్టి మురళి కృష్ణారావు , రెడ్ క్రాస్ మెంబర్, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు మరియు వాలంటరీస్ పాల్గొనడం జరిగింది. అల్పాహారం ఏర్పాటు చేసినందుకు రెడ్ క్రాస్‌కి, అర్జీదారులు ,సిబ్బంది, తమ ధన్యవాదాలు తెలియజేశారు

# అనుమతిలేని పిల్లల దత్తతును ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు





**– అలా జరిగితే సంబంధిత గ్రామ అధికారులపై చర్యలు**
**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక**

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి కార్యక్రమాల కన్వర్జెన్సీ సమావేశాన్ని సభ్యులైన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో మూడవ అడిషనల్ డిస్టిక్ జడ్జి,భీమవరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం.ఏ సోమశేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూజిల్లాలో మహిళలు, ఆడపిల్లలు, చిన్నారులు స్వేచ్ఛగా జీవించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనుమతులేని పిల్లల దత్తతులు ఎట్టి పరిస్థితుల్లో జరగరాదన్నారు. ఎప్పటికప్పుడు గ్రామంలోని విఆర్వోలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసు, అంగన్వాడిలు సమాచారాన్ని సేకరించి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా ఇటువంటి దత్తతలు జరిగితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ఆన్లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎక్కడ సంప్రదించాలి తదితర వివరాలను కరపత్రాలు ముద్రించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలో శిశు గృహ సెంటర్ ఉండి సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో నిర్వహించడం జరుగుతుందని,దీనిని త్వరలో విసాకోడేరుకు మార్చేందుకు అవసరమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. వన్ స్టాప్ సెంటర్, శిశు గృహ, పిల్లలు దత్తతు, బాల సదన్ తదితర సెంటర్లలో నిర్వహించే కార్యక్రమాలపై వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. మూడవ అదనపు జిల్లా జడ్జి ,భీమవరం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం.ఏ సోమశేఖర్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులుపై జరిగే ఆకృత్యాలను నిరోధించడం సామాజిక బాధ్యత అని,అధికారులందరూ కలిసికట్టుగా పనిచేసి నిరోధానికి కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆర్.రాజేష్, డీఎస్పీ డాక్టర్ శ్రీ వేద,సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ ధనలక్ష్మి, ఐసిఐసిడిఎస్ నోడల్ అధికారి పి.విజయలక్ష్మి,సి డబ్ల్యూసి చైర్ పర్సన్ పి.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి,సిపిఓ శ్రీనివాసరావు, డిఇఓ ఈ.నారాయణ, డిపిఆర్ఓ టీ.నాగేశ్వరరావు, డిఎంహెచ్వోడాక్టర్ డి మహేశ్వరరావు,జిల్లా కార్మికశాఖ అధికారి ఏ.లక్ష్మి,జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకమాన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అనంతపురం పోలీస్ స్టేషన్లో లాయర్ మృతిపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు

**– ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి**
**– బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అనంతపురంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఈనెల 28వ తేదీన సీనియర్ న్యాయవాది బోయ వెంకట శేషాద్రి గుండెపోటుతో మృతి చెందడానికి కారకులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ లాయర్స్ ఫ్రంట్‌రాష్ట్రఅధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టుల సీనియర్ న్యాయవాది జి.రోనాల్డ్ రాజు కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఒక కేసు నిమిత్తం తన జూనియర్ న్యాయవాదులతో కలిసి ఈనెల 28వ తేదీన అనంతపురం లోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ కి వచ్చిన అక్కడి బార్ అసోసియేషన్ సభ్యులు శేషాద్రి పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. స్టేషన్లోకి జూనియర్ లాయర్లను రాకుండా అడ్డుకొని, అకస్మాత్తుగా ఆయన దగ్గర ఉన్న సెల్ ఫోన్ లాక్కొని, మానసికంగా హింసించి,ఆయన అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టుతో కింద పడిపోయి మరణించిన సంఘటన రాష్ట్రంలోని న్యాయవాదులందరినీ ఆవేదనకుగురిచేసిందని మానవహక్కుల సంఘానికి పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో ఒక న్యాయవాది పట్ల అనుచితంగా ప్రవర్తించి, పరోక్షంగా ఆయన మృతికి కారణమైన పోలీసు అధికారులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని, శేషాద్రి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని రోనాల్డ్ రాజు జాతీయ మానవ హక్కుల సంఘానికి పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర డిజిపి ని,రాష్ట్ర హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని, అనంతపురం జిల్లా కలెక్టర్,ఎస్పి, అక్కడి మూడవ పట్టణ సిఐని ఈఘటనలో ప్రతివాదులుగా చేరుస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ కు ఆన్లైన్లో ఫిర్యాదు పత్రాలను పంపించారు.

# బాధ్యతాయుతంగా సేవలు అందించిన పశు సంవర్ధకశాఖ అధికారి

**– జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి పి.ధాత్రిరెడ్డిచే సత్కారం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలు అందించి ఈనెల 31న పదవీ విరమణ చేస్తున్న పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా.జి.నెహ్రూబాబును కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.జి. నెహ్రూబాబును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలుశాలువతో సత్కరించి జ్ఞాపికను అందించి అభినందించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు పోషకులకు అందుబాటులో ఉంటూ పశువులకు అవసరమైన వైద్యసేవలు అందించడంతోపాటు పాడి పరిశ్రమ అభివృద్ధి, ఇతర సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేశారన్నారు. వారి 39 సంవత్సరాల నిర్విరామ సేవలను తోటి అధికారులుస్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, పదవీ విరమణ చేస్తున్న పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.జి.నెహ్రూబాబు విధినిర్వహణలో అంకితభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి, కె.భాస్కర్, జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా వైద్యం అందించాలి : విప్ నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** రోగులకు కార్పొరేట్ తరహా మెరుగైన వైద్య సేవలను వైద్యులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని నాయకర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. అస్పత్రిలో శుభ్రతను పరిశీలించారు. అనంతరం వైద్యులతో సమావేశమయ్యారు. మందులు, ఇతర అంశాలపై చర్చించి మాట్లాడారు. అస్పత్రి స్థాయి పెరిగింది. వచ్చే రోగుల సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతుంది. ఇదే విదంగా మీరు రోగులకు సేవలం దిస్తే ఇంకా మంచి పేరు వస్తుంది. గతంలో అపరేషన్లు చేసే సమయంలో కొంత మంది చేతివాటం ప్రదర్శించేవారు. ప్రస్తుతం అది లేదు. ఇది శుభపరిణామం, ఇటీవల కాలంలో అపరేషన్ల సంఖ్య కూడా పెరిగింది. ఈ సంఖ్యను మరిం త పెంచేందుకు మీరంతా కృషి చేయాలి. ఆస్పత్రికి కావాల్సిన సదుపాయాలను త్వరలో సమకూర్చుతానని నాయకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ సుప్రియ,జట్టు గణేష్, రామకృష్ణ,చాందిని, నాయకులు బందేల రవీంద్ర, వలవల నాని ,గంట కృష్ణ, పోలిశెట్టి సాంబ, వత్తిప్రోలు సతీష్ , నిప్పులేటి తారకరామారావు ,మైల వసంతరావు ,వాతాడి కనకరాజు,పొన్నమండి యుగేందర్ గన్నా బత్తల ప్రసాద్ ,గ్రంధి నాని,పొన్నమండ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ షాపు అద్దె కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న పోలీస్ దుకాణ సముదాయలలో షాపు నెంబర్ 10ను అద్దె ప్రతిపాదికన అద్దెకు ఇచ్చుట కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఈ పత్రిక ప్రకటనలో తెలియ చేయడం జరిగింది. దుకాణంను అద్దెకు తీసుకునే ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు లను ఏఆర్ డిఎస్పి బి.చంద్ర శేఖర్ కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియ చేశారు. ఏదైనా సమాచారం తెలుసుకునే వారు ఏఆర్ డిఎస్పి బి.చంద్ర శేఖర్ ఫోన్ నెంబర్ 9440796602కు సంప్రదించగలరు.

## సేంద్రీయ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు

**– ఉత్పత్తుల విక్రయ శాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** సేంద్రీయ ఆహారం, ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం వద్ద ఏర్పాటుచేసిన సేంద్రీయ ఉత్పత్తుల విక్రయశాలను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి సందర్శించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి సూచనల మేరకు ప్రతి సోమవారం సేంద్రీయ ఉత్పత్తులపై అవగాహన, ప్రోత్సహించేందుకు ఆయా ప్రకృతి వ్యవసాయం వారి సహకారంతో ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటుచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా సేంద్రీయ ఉత్పత్తుల విక్రయశాలలో ఉత్పత్తుల ప్రత్యకతను నిర్వహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఉత్పత్తులను కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి కొనుగోలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు సాగుచేసిన ఉత్పత్తులు ప్రజలకు మేలుచేస్తాయని కలెక్టర్ అన్నారు. అక్కడవున్న పలు సేంద్రీయ కూరగాయలు, తేనే, ఇతర ఉత్పత్తులను పరిశీలించి వాటిని ఏఏ ప్రాంతాల నుండి తీసుకువస్తున్నది ఆరా తీశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, ఉధ్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్ తదితరులు ఉన్నారు.